


## గోళ్లపాడు చానల్ పరిశీలించిన పువ్వాడ

keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

బుధవారం 25, జనవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

### లే అవుట్ల అనుమతులను గడువు లోగా

# పూర్తి చేయాలి..



## లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశంలో కలెక్టర్ వీపీ.గౌతమ్



(ఖమ్మం-కెరటం న్యూస్) :

**లే అనుమతులను** నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమా వేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ, సుడా పరిధిలో లే-అవుట్ ఆమోదం కొరకై అందిన (15) దరఖాస్తులను పరిశీలించారు. నిబం ధనల మేరకు సమ ర్పించబడిన (6) దర ఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, నీటి పారుదల, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దర ఖాస్తులను 21 రోజుల లోపు ఆయా శాఖలకు సంబంధించిన అనుమతులను జారీచేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావే శంలో ఆమోదించడం జరుగుతుందని అన్నా రు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాల న్నారు. అనుమతులు జారీకి సంబంధిత శాఖాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పిదపనే అనుమతులు జారీచేయాలని కలెక్టర్ సూచించారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్దంగా సమగ్ర ప్రణాళికబద్దంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా మిగతా 2లో..

### నేటి నుండి భక్త రామదాసు

# జయంతి ఉత్సవాలు

- మూడు రోజుల పాటు నిర్వహణ
- హాజరుకానున్న మంత్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు
- పట్టు వస్త్రాలు సమర్పించిన రామదాసు పదోతరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు దంపతులు
- ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

(నేలకొండపల్లి-కెరటం న్యూస్) :

**24 నేలకొండపల్లి** మండల కేంద్రంలోని శ్రీ భక్త రామదాసు ధ్యాన మందిరంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా కలెక్టర్ పాలన యంత్రాంగం, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, భక్త రామదాసు విద్వత్ కళాపీఠం ఆధ్వర్యంలో నేటి నుండి మూడు రోజులపాటు జరగనున్న శ్రీ భక్త రామదాసు జయంతి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ



ఉత్సవాలకు సభాధ్యక్షులుగా స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డితో పాటు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్, ఎక్సైజ్, యువజన, పర్యాటక, సాంస్కృతిక, మిగతా 2లో..

# 39 నెలలుగా పస్తులు

### సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు నెలనెలా జీతాలు.. మేం పస్తులు ఉండాలా?

### ఖాళీ కంచాలతో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు హాస్టల్ వర్కర్ల ధర్నా

(భద్రాచలం-కెరటం న్యూస్) :

**సిఐటియు తెలంగాణ** రాష్ట్రంలో ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఐఏఎస్ ఐపీఎస్ అధికారులకు నెల నెల జీతాలు గిరిజన హాస్టల్ కార్మికులకు మాత్రం 39 నెలలుగా వేతనాలు లేక పస్తులు ఉంటున్న ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ ప్రశ్నించారు గిరిజన హాస్టల్ అవుట్సోర్సింగ్ మరియు డైలీ వేజ్ కార్మికులు హైదరాబాదులోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఖాళీ కంచాలతో ధర్నా నిర్వహించారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జనవరి మూడో తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులు హైదరాబాదులో కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటి యు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ కార్మికుల మిగతా 2లో..





# 39 నెలలుగా పస్తులు..

(మొదటిపేజీ తరువాయి..)

వేతనాల బడ్జెట్ రూ 9 కోట్ల రూపాయల చెక్కును ఆర్థిక శాఖ నుండి వెంటనే క్లియరెన్స్ ఇచ్చి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు అలాగే డైలీ వేజ్ కార్మికుల వేతనాలు చెల్లింపు కోసం విడుదల చేసిన రూ 13 కోట్ల రూపాయల బడ్జెట్ కు ఆర్థిక శాఖ ఈ కుబేర్ ద్వారా విధించిన బడ్జెట్ ఫ్రీజింగ్ ను వెంటనే తొలగించాలని డైలీ వేజ్ వర్కర్లకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ముఖ్యమంత్రి మంత్రుల జీతాల చెల్లింపుకు లేని ఫ్రీజింగ్ కార్మికుల వేతనాల చెల్లించటానికి ఫ్రీజింగ్ ఎందుకు పెడుతున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు బకాయి వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం తీవ్రమైన జాప్యం చేస్తుందని విమర్శించారు చేసిన పనికి జీతాలు చెల్లించకపోవడం రాజ్యాంగ విరుద్ధమని వేతనాలు చెల్లింపులు చట్టాన్ని ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ విమర్శించారు గిరిజన కార్మికుల ఆకలి బాధలు ముఖ్యమంత్రికి మంత్రులకు వినిపించడం లేదా అని గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు ప్రశ్నించారు ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ అధికారులు గతంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదని విమర్శించారు చనిపోయిన కార్మికుల కుటుంబాల వారికి డైలీ వేజ్ వర్కర్ గా ఉద్యోగం ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు గిరిజన కార్మికులు చేస్తున్న పోరాటం పట్ల గిరిజన ఎమ్మెల్యేలు స్పందించాలని విజ్ఞప్తి చేశారు వేతనాలు చెల్లింపుల సమస్యను పరిష్కారం చేసి ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు వేతనాలు చెల్లింపులకు అవసరమైన బడ్జెట్ ను పూర్తిస్థాయి లో ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు వేతనాల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు హాస్టలు వర్కర్ల పోరాటం కొనసాగుతుందని ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొనసాగుతున్న నిరవధిక రేపటి నుంచి ఖమ్మం మరియు ములుగు జిల్లాల్లో కూడా ప్రారంభమవుతుందని బి మధు తెలిపారు ధర్నా కార్యక్రమానికి హాస్టల్ డైలీ వేజ్



మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే బ్రహ్మాచారి అధ్యక్షులు నాయకులు రత్నం రాజేందర్ పాయం ముత్తయ్య రాములు జలంధర్ ఈ సంపద్మ లక్ష్మణ్ నాయక్ తిరుపతమ్మ కాకా సమ్మక్క భద్రమ్మ జోడలక్ష్మి రామారావు రాము నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి భక్త రామదాసు జయంతి ఉత్సవాలు



(మొదటిపేజీ తరువాయి..)

పురావస్తు శాఖ మాత్యులు వి శ్రీనివాస్ గౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథిరెడ్డి, శాసనమండలి సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, తాత మధుసూదన్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, స్థానిక సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపీటీసీలు బొడ్డు బొందయ్య, దోసపాటి కల్పన, శీలం వెంకటలక్ష్మి హాజరుకానున్నారు. విశిష్ట అతిథులుగా జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్, కరీంనగర్ కలెక్టర్ ఆర్ వి కర్ణన్, భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి బి శివాజీ, ఆత్మీయ అతిథులుగా సెక్రటేరియట్ ముఖ్య పౌర సంబంధాల అధికారి వనం జ్వాలా నరసింహారావు, ఓ ఎస్ డి దేశపతి శ్రీనివాసు హాజరుకానున్నారు. మూడు రోజులపాటు జరగనున్న భక్త రామదాసు జయంతి ఉత్సవాలలో ప్రధానంగా నిత్య పూజా కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల బృందాలచే ఇతర సంగీత కళాకారులచే నిర్వహించే రామదాసు కీర్తనల గానము, సంగీత నృత్య కార్యక్రమాలు, భక్తులను, సంగీత ప్రియులను అలరించనున్నాయి. రామదాసు జయంతి ఉత్సవాల సందర్భంగా రామదాసు పదోతరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు దంపతులు మంగళవారం భక్త రామదాసు ధ్యాన మందిరానికి విచ్చేసి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపీటీసీ బొడ్డు బందయ్య, భక్త రామదాసు విద్వత్ కళా పీఠం చైర్మన్ సాధు రాధాకృష్ణమూర్తి పూజారి రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లే అవుట్ల అనుమతులను గడువు లోగా

# పూర్తి చేయాలి..





(మొదటిపేజీ తరువాయి..)

కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల స్నేహలత, శిక్షణ కలెక్టర్ రాధికా గుప్తా, ఇరిగేషన్ సి. ఇ. శంకర్ నాయక్, రెవిన్యూ డివిజనల్ అధికారి రవీంద్రనాథ్, జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహక అధికారి వి. వి. అప్పారావు, సర్వే ల్యాండ్ రికార్డు ఏ. డి. శ్రీనివాసులు, రఘునాథపాలెం, కొణిజర్ల, చింతకాని, ముదిగొండ, ఖమ్మం అర్బన్,రూరల్, తహశీల్దార్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేస్తాం

**జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నా భుజస్కంధాలపై ఉంది టీయూడబ్ల్యూజే (టిజేఎఫ్) అభినందన కార్యక్రమంలో స్పందించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 24, కెరటం న్యూస్**

ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ భారీ బహిరంగసభలో, మూడు రాష్ట్రాల ముఖ్య మంత్రులు, లక్షలాదిమంది ప్రజల సమక్షంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు నెల రోజుల్లో కేటాయిస్తామన్న భరోసాను నాతో పాటు ఆర్థికశాఖమంత్రి తన్నీరు హరీష్ రావుకు అప్పగించిన విషయాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తానని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టమైన హామీ ఇచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తన భుజస్కంధాలపైనే ఉందన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగసభలో సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు కేటాయి చాలని ఇచ్చిన హామీని ఖమ్మం జర్నలిస్టుల పక్షాన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేసిన కృషికి ఫలితంగా సోమవారం టీయూడబ్ల్యూజె (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినా ాయణ, ప్రధానకార్యదర్శి చిర్రా రవిల ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఖమ్మం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాత్రి జర్నలిస్టులు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృత్షతలు తెలియ జేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులను ఉద్దేశించి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఇచ్చిన అస్యూ రెన్స్ ను తూచా తప్పకుండా పాటించేందుకు ఆర్థిక శాఖామంత్రి హరీష్ రావు సహకారంతో ఇండ్ల స్థలాల కేటాయింపు పూర్తిచేస్తామన్నారు. గతంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా టీయూడ బ్ల్యూజే(టీజేఎఫ్) బహిరంగసభలో, ప్రెస్ అకాడెమీ ఛైర్మెన్ అల్లం నారాయణ సమక్షంలోనే ఇండ్ల స్థలాల సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని గుర్తు చేశారు.

సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపులో ప్రభుత్వ స్థలం చాలకపోతే ప్రైవేట్ స్థలం కొనుగోలు చేసైనా ఇండ్ల స్థలాల ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఇంతహామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ కు మనం అందరం కృతజ్ఞతలు తెలపాలని మంత్రి సూచించారు. ఇప్పటికే జర్నలిస్టులకు అనువైన ప్రభుత్వ స్థలాన్ని చూడాలని ఉమ్మడి జిల్లా కలెక్టర్ లకు సూచించినట్లు మంత్రి తెలిపారు. ఇండ్ల స్థలాల కేటాయింపులో న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తలతో ప్రణాలికను తయారు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ స్థల కేటాయింపుతో పాటుగా నిర్మాణానికి నిధులు ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఖమ్మం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చిన తర్వాత మిగతా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేల కు మార్గదర్శకాలు చేసి నియోజకవర్గాల వారిగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పిం చేందుకు కృషిచేస్తానని తెలిపారు. అనంతరం టీయూడబ్ల్యూజ ా(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... రెండు దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురు చూస్తున్న ఇండ్ల స్థలాల కోరిక.. మంత్రి పువ్వా డ అజయ్ కుమార్ సహకారంతో నెరవేరుతు న్నందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు వి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి కొరకొప్పుల రాంబాబు, నగర అధ్యక్షులు బాలబత్తుల రాఘవ, కార్యదర్శి అమరవరపు కోటేశ్వరావు, టెంజూ నగర అధ్యక్షకార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్ నాయకులు రాజేంద్రప్రసాద్, టి ఎస్ చక్రవర్తి, ఎస్కె జానీపాషా, యం.కోటేశ్వరరావు, బిక్కి గోపి, బోయిన కృష్ణ, పిన్ని సత్యనారాయణ, మోహన్, ఆర్ కె, జక్కుల వెంకటరమణ, బండి కుమార్, జి కుమార్, వెంపటి నాయుడు, యాదగిరి, వెంకటేశ్వర్లు, పానకాలరావు తదితరులు పాల్గొన్నారు.



## తాతా నిఖిల్ కు నివాళులు అర్పించిన రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు శ్రీనివాస్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడు తాతా నిఖిల్ మృతి చెందారు. తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలోని వారి నివాసమునకు వెళ్లి వారి కుటుంబాన్ని రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు శ్రీనివాస్ గారు పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం నిఖిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారితో పాటు ములుగు జడ్పిటిసి శశిధర్ పాల్గొన్నారు.

## వద్దిరాజుకు లింగాల రవికుమార్ శుభాకాంక్షలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కు బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా విజయవంతంగా ప్రజాసేవలో ముందుకు సాగాలని కోరుతూ వద్దిరాజు రవిచంద్రను లింగాల రవికుమార్ సాలువతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం నేతలు మోటపోతుల బాబురావు పప్పుల నాగేశ్వరరావు తప్పేట భాస్కర్ ఎర్ర గంగాధర్ కె రామారావు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

## రాజ్యసభ సభ్యుడు వద్ది రాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బాణోత్ మదన్ లాల్



**వైరా, కెరటం న్యూస్**

బీఆర్ యస్ పార్టీ పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం వైరా మాజీ శాసన సభ్యులు బాణోత్ మదన్ రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

**ఖమ్మం, కెరటం న్యూస్**




రానున్న తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలనిలి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీ ప్రవీణ్ ఈరోజు ఖమ్మం నగరం ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక మంచి కంటి భవనంలో జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి.ప్రవీణ్ మాట్లడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదటి 10.89శాతం కేటాయింపు చేస్తే క్రమంగా తగ్గించి గత సంవత్సరం 8.49శాతం నిధులు విద్యారంగానికి కేటాయింపు చేశారని ఈ సారి 30శాతంనిధులు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన గురుకులాలు, హాస్టళ్ల కు సోంత భవనాలు లేవని వాటికి నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య అభివృద్ధికి నిధులు కేటాయించకుండా ఉంటే భవిష్యత్ తరాలకు విద్య అందని ద్రాక్ష గా మారుతుంది.స్కాలర్ షిప్స్ , మెస్ ఛార్జీలు కేటాయింపు లేక పోవడం ,మధ్యాహ్న భోజనం కోసం నిధులు ఇవ్వక పోవడం లాంటి వాటికి ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించాలి. విద్యారంగానికి కావాల్సిన అవసరాలు తీర్చకుండా తెలంగాణ బంగారు తెలంగాణ అంటే ఎలా సాధ్యమవు అవుతుందని ఆయన అన్నారు . ముందుకావాల్సింది బంగారు తెలంగాన కాదు విజ్ఞాన తెలంగాణ కావాలని ఆయన అన్నారు.బడ్జెట్ నిధులు కోసం పోరాటాలు నిర్వహిస్తామన్నారు రాష్ట్ర బడ్జెట్ లో నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో హస్టల్స్, గురుకులాలు కూడా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కన్వీనర్ తరుణ్ నాయకులు సాయి, హనుమంతరావు వెంకట సాయి, పాల్గొన్నారు.

# గోళ్లపాడు చానల్‌ను పరిశీలించిన మంత్రి పువ్వాడ



**ఖమ్మం, జనవరి 24, కెరటం న్యూస్**

గోళ్లపాడు ఛానల్ ఆధునికీకరణ, సుందరీకరణ పనులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభిలతో కలిసి మంగళవారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. 29వ డివిజన్ ప్రకాశ్ నగర్ లోని ప్రొ. కె. జయశంకర్ పార్క్, 34వ డివిజన్ పంపింగ్ వెల్ రోడ్ లోని కాళోజీ నారాయణ రావు, మంచికంటి రామకిషన్ రావు, కొండా లక్ష్మణ్ బాపూజీ పార్కులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దుర్భరమైన, దుర్గంధమైన ప్రదేశంతో, దోమలు, అపరిశుభ్ర వాతావరణంలో 3వ పట్టణ ప్రజలు నివసించేవారని, ముఖ్యమంత్రి 2016 లో జిల్లా పర్యటనను పురస్కరించుకుని పాదయాత్ర చేసి పరిశీలించి ప్రాంత అభివృద్ధి నిధులు మంజూరు చేశారన్నారు. గోళ్లపాడు ఛానల్ పనులు రూ. 100 కోట్లతో చేపట్టినట్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు, 11 కి.మీ. మేర సుందరీకరణ తోపాటు ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు ఆహ్లాదం పంచడానికి 10 పార్కులు, ఆహ్లాదం తోపాటు ఆరోగ్యం కోసం ఓపెన్ జిమ్, క్రీడాప్రాంగణాల ఏర్పాటుచేసి, బాస్కెట్ బాల్, షటిల్, మెగా చెస్ బోర్డు, స్కెటింగ్ రింక్స్ లు తదితర క్రీడల కోర్టులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గోళ్లపాడు ఛానల్ పై ఏర్పాటు చేసిన పార్కులు తెలంగాణ వైతాళికులు ప్రొ. కె. జయశంకర్, కాళోజీ నారాయణ రావు, కొండా లక్ష్మణ్ బాపూజీ,, మంచికంటి రామకిషన్ రావు, పద్మశ్రీ వనజీవి రామయ్య, రజబ్ అలీ తదితరుల పేర్లను రాజకీయాలకు అతీతంగా నామకరణం చేసినట్లు ఆయన అన్నారు. రాష్ట్ర మంత్రి కె. తారకరామారావు చే పార్కుల ప్రారంభోత్సవం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మిగులు పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణ లాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, మునిసిపల్ ఏఇ సతీష్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధుకై ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు

# ధర్నాని జయప్రదం చేయండి

### కెవిపిఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కేవీపీఎస్ ఖమ్మం జిల్లా కార్యాలయంలో టూ టౌన్ కమిటీ సమావేశం జరిగింది. యొక్క సమావేశంలో కేవీపీఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి 1500 యూనిట్లు ఇస్తామన్న హామీని తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు దళిత బంధు ఎంపిక పారదర్శకంగా చేసేందుకు జిల్లా కలెక్టర్లకు బాధ్యత అప్పగించాలని వారు కోరారు 2022 2023 సంవత్సరాలకు గాను దళిత బంధు కోసం కేటాయించిన 1770 కోట్లు తక్షణమే విడుదల చేయాలని ఇప్పటికే ఎస్సీ కార్పొరేషన్ నాలుగు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న రుణాలలో తక్షణమే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో కెవిపిఎస్ టూ టౌన్ ప్రధాన కార్యదర్శి బొట్ల సాగర్ అధ్యక్షులు నకరికంటి చిరంజీవి, నాయకులు గుమ్మడి బిక్షం చెరుకుపల్లి వీరభద్రం గొర్రెల మేఘన మొగిలి విజయ బోడ అశోక్ జర్రిపోతుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కుటుంబాన్ని పరామర్శించిన పల్లా అనసూయమ్మ, వేలేరు జెడ్పీటీసీ చాడ సరిత, విజేందర్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు %ఠ% ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారి సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడైన తాతా నిఖిల్ మృతి చెందగా, ఆ సమాచారం తెలుసుకున్న రాష్ట్ర రైతుబంధు అధ్యక్షులు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి తల్లి గారైన పల్లా అనసూయమ్మ గారు, పల్లా రాజేశ్వర్ రెడ్డి సోదరి వేలేరు జెడ్పీటీసీ చాడ సరిత విజేందర్ రెడ్డి మంగళవారం పిండిప్రోలు గ్రామంలోని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ నివాసంలో తాతా నిఖిల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, అనంతరం ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు.





# సమీకృత కలెక్టరేట్‌లో హరితహారం





**ఖమ్మం, జనవరి 24, కెరటం న్యూస్**

సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో పచ్చదనం వెల్లివిరిసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ భవన సముదాయం ఆవరణలో ఏర్పాటుచేసిన బృహత్ పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవన సముదాయం ఆవరణలో 3 ఎకరాల స్థలంలో బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. 3 వేల మొక్కలు ఇట్టి వనంలో నాటుతున్నట్లు ఆయన అన్నారు. నాటిన ప్రతి మొక్క సంరక్షించబడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ భవన సముదాయం లోని ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్, కలెక్టరేట్ రికార్డు రూం లను సందర్శించి చేపట్టాల్సిన భద్రతా చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. సముదాయం లో అధికారుల, సిబ్బంది వాహనాల పార్కింగ్ పై సూచనలు చేశారు. పార్కింగ్, నో పార్కింగ్ సైన్ బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, డిఆర్డీఓ విద్యాచందన, అధికారులు తదితరులు ఉన్నారు.





## తాతా నిఖిల్‌కు నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడు తాతా నిఖిల్ మృతి చెందారు.తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలోని వారి నివాసమునకు వెళ్లి వారి కుటుంబాన్ని ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు గారు పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం నిఖిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారితో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు బూర్గంపాడు జెడ్పీటీసీ, రామ కొండారెడ్డి, వంశీ కృష్ణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎంపీ రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు

**బాణసంచా కాల్చుతూ,బ్యాండ్ మేళాల చప్పళ్లు, కేరింతలతో రవిచంద్రకు అపూర్వ స్వాగతం పలికిన యువత**
**అన్నదానంలో మధ్యాహ్న భోజనం చేసిన 7వేల మంది**








**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు ఖమ్మంలో ఘనంగా జరిగాయి. హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం ఖమ్మం చేరుకున్న ఆయనకు వందల మంది యువకులు బాణసంచా కాలుస్తూ, బ్యాండ్ మేళాల చప్పళ్లు, కేరింతలతో అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరు కాగా, ఉమ్మడి ఖమ్మం,వరంగల్ జిల్లాల నలుమూలల నుంచి రవిచంద్ర బంధుమిత్రులు, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు వేల సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా మంత్రి అజయ్, ఎంపీ రవిచంద్రలు కేక్స్ కట్ చేశారు.ఎంపీ వద్దిరాజుకు జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్,సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్,బీఆర్ఎస్ ఖమ్మం నగర శాఖ అధ్యక్షుడు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు శాఖమూరి రమేష్,గుండ్లపల్లి శేషగిరిరావు,జల్లెల శ్రీనివాస్ యాదవ్, మున్నూరుకాపు ప్రముఖులు పారా నాగేశ్వరరావు,ఆకుల గాంధీ,పొదిల రవికుమార్, శెట్టి రంగారావు,తోట రామారావు, పాల్వంచ రామారావు,తీగల విజయ్, రాపర్తి రాజా, గణేష్,మాటేటి రవి,యువతేజాలు చిరంజీవి,భానుప్రతాప్,గౌరిశెట్టి వినోద్,నలబాల హరీష్,గుమ్మడెల్లి ప్రశాంత్,హరీష్,ఆకుల సాయి ,దోసపాటి కిరణ్,అరుణ్ నాయక్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, పలువురు కార్పొరేటర్స్, పాత్రికేయులు, పోలీసు అధికారులు, న్యాయవాదులు, మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులు,బౌన్సర్స్,హిజ్రాలు రవిచంద్రకు హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.వేద పండితులు ఆశీస్సులు అందజేశారు.

# సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసిన రైతులకు సన్మానం



**తల్లాడ, కెరటం న్యూస్**

తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో కుర్నవల్లి ఎస్ ఎన్ ఆర్ గార్డెన్ లో సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసిన రైతులు శీలం వెంకటేశ్వర రెడ్డి యరమల రవీంద్రారెడ్డి ఐలూరి లక్ష్మారెడ్డి లను తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు నున్నా నాగేశ్వరరావు తాతా భాస్కర రావు శాలువా కప్పి సన్మానించారు ఈ సందర్భంగా సుదర్శన్ రావు మాట్లాడుతూ వ్యవసాయంలో ఎన్నో ఒడిదుడుకులు కష్టనష్టాలు ఎదురైన ఎటువంటి రసాయనిక మందులు వాడకుండా ఆహార పదార్థాలు ఉత్పత్తి చేయటం అభినందనీయం అన్నారు లాభాల కోసం నేడు ఆహార పదార్థాలన్నీ కల్తీలు జరుగుతున్నాయని తద్వారా ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు సేంద్రియ వ్యవసాయం ద్వారా నాణ్యమైన ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేసిన రైతులను గౌరవించుకోవాలని ఈ పద్ధతి వ్యవసాయం చేసే రైతులను ప్రభుత్వ ప్రోత్సాహం అందించి రైతులను చైతన్య పరచాలని అన్నారు ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలనే లక్ష్యంతో రైతులందరూ సేంద్రియ పద్ధతిలో పంటలు పండించి రసాయనాలు లేని ఆహార పదార్థాలు పండించే విధంగా ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు ప్రభుత్వ ప్రోత్సాహం అందితే మరికొంతమంది రైతులు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయానికి ముందుకు వచ్చే అవకాశం ఉన్నదని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బోంతు రాంబాబు శీలం సత్యనారాయణ రెడ్డి శీలం పకీరమ్మ నల్లమోతు మోహన్ రావు అయినాల రామలింగేశ్వరరావు కుర్నవల్లి రైతు సంఘం నాయకులు కట్టా దరగయ్య ఐలూరు కోటారెడ్డి ఐలూరి వెంకట శేషరెడ్డి ఐలూరి రామిరెడ్డి ఐలూరి సత్యనారాయణరెడ్డి ఐలూరి వెంకట చలపతి రెడ్డి గుర్రాల గోపాల కృష్ణారెడ్డి బత్తుల పూర్ణచంద్రరావు ఐలూరి నరసింహ రెడ్డి ఐలూరి లక్ష్మారెడ్డి ఎర్రమల శ్రీనివాస్ రెడ్డి ఐలూరి లక్ష్మీనారాయణ రెడ్డి దూల్ల జనార్ధన్ పామర్తి సత్యం బత్తుల కోటేశ్వరరావు ఐలూరి పద్మ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా మార్కండేయ స్వామి జయంతి వేడుకలు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం నగరం లో రంగనాయకుల స్వామి ఆలయం లో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను నిర్వహించటం జరిగింది . ఖమ్మం నియోజక వర్గ కమిటీ , ఉద్యోగ , రిటైర్డ్ ఉద్యోగ , యువజన , మహిళ విభాగాల సహకారం తో ఘనంగా పూజలు జరిపారు . పద్మశాలి కుల భాంధవులు అందరూ శివలింగానికి పాలబిషేకం చేసి ప్రత్యేక పూజలు జరిపారు . అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కమర్తపు మురళి , ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , గౌరవ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర్ రావు , వర్కింగ్ ప్రెడెంట్ జల్లా లక్ష్మీనారాయణ , ఖమ్మం నియోజక వర్గ కమిటీ అధ్యక్షుడు పెండేం జనార్ధన్ , బండారు శ్రీను , చందా వీరభద్రమ్ , రచ్చ శ్రీను , పులిపాటి సంపత్ , పిల్లలమర్రి కొండల్ రావు , దేవర్సెట్టు సత్యనారాయణ , కే . గోపాలరావు , పి. శ్రీను , పి. అశోక్ , గురులింగం , ఇంజామూరి సంధ్యా రాణి , పి.విజయలక్ష్మి , జి. కవి , పి. సత్యనారాయణ తదితరులు పాల్గోన్నారు.

# ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది



**మరిన్ని మొక్కల్ని నాటడం ద్వారా మనతో పాటు భవిష్యత్తు తరాలకు మేలు**
**ఎంపీ సంతోష్ కుమార్ ఉద్యమ స్ఫూర్తితో 17కోట్ల మొక్కల్ని నాటించడం అభినందనీయం**
**తన పుట్టినరోజు సందర్భంగా కేబీఆర్ పార్కులో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆధ్వర్యంలో మొక్కల్ని నాటిన ఎంపీ రవిచంద్ర**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పర్యావరణ సమతుల్యాన్ని, ప్రకృతిని పరిరక్షించాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.మానవాళిని పట్టి పీడిస్తున్న భూతాపాన్ని, వాతావరణ కాలుష్యాన్ని పారదోలేందుకు పెద్ద ఎత్తున మొక్కల్ని నాటడం, నాటించడం, వాటిని పరిరక్షించడం అత్యవసరం చెప్పారు. రవిచంద్ర తన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఉదయం బంజారాహిల్స్ కేబీఆర్ పార్కులో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆధ్వర్యంలో మొక్కల్ని నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు ఎంపీ సంతోష్ కుమార్ మొక్కల్ని నాటే,నాటించే,వాటి పరిరక్షించడాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకుపోతున్నారని వివరించారు.ఈవిధంగా ఇప్పటివరకు 17కోట్ల మొక్కల్ని నాటించిన,వాటిని పరిరక్షిస్తున్న సంతోష్ కుమార్ అభినందనీయులని రవిచంద్ర కొనియాడారు.మొక్కల్ని నాటే కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజుతో పాటు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్,కాపునాడు జాతీయ అధ్యక్షులు తాడివాక రమేష్ నాయుడు,మున్నూరుకాపు ప్రముఖులు కొండా దేవయ్య, సర్ధార్ పుట్టం పురుషోత్తంరావు,ఆవుల రామారావు,ఉరుమడ్ల నర్సింహా,ఊసా రఘు,గుండ్లపల్లి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేబీఆర్ పార్కు వాకర్స్ అసోసియేషన్ ప్రముఖులు,అటవీ శాఖ సిబ్బంది ఎంపీ రవిచంద్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# అగ్ని ప్రమాదాల నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలి : కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం, జనవరి 24 కెరటం న్యూస్**



అగ్ని ప్రమాదాల నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవన భద్రతా చర్యలు, అగ్నిమాపక చర్యలు తప్పనిసరిగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇటీవల హైదరాబాద్ లో అగ్నిప్రమాదాలు సంభవించి మరణాలు జరిగినట్లు, అలా జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటే ఆస్తి, ప్రాణ నష్టం నివారించ వచ్చని ఆయన తెలిపారు. 5 అంతస్తులకు మించి నిర్మాణం ఉంటే ఫైర్ అనుమతి ఉండాలని, వాణిజ్య, అపార్ట్మెంట్, మాల్స్, పాఠశాలలు, ఆసుపత్రులు అగ్నిమాపక చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో ఉన్న ప్రదేశాల్లో, పురాతన భవనాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. 500 చదరపు అడుగుల పైబడి నిర్మాణాలకు అగ్నిమాపక ధ్రువీకరణ పొందేలా చూడాలన్నారు. సెల్లార్ లలో ఎటువంటి కట్టడాలు కానీ, నిల్వలు గాని ఉంచకుండా చర్యలు తీసుకోవాలని, టౌన్ ప్లానింగ్, పోలీస్ వారు సంయుక్త తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రోడ్లు, చెరువులు, జాతీయ రహదారులపై ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, నగరంలో 7 సినిమాహాళ్లు, 16 పాఠశాలలు/కళాశాలలు, 15 ఫంక్షన్ హాళ్లు, 21 మాల్స్ ని గుర్తించినట్లు, అగ్నిమాపక నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వి.పి. గౌతమ్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు, జిల్లా అగ్నిమాపక అధికారి జయప్రకాష్, మునిసిపల్, రెవిన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.